

# నేటి పత్రిక ప్రజా వార్త

NETI PATRIKA PRAJA VARTHA

తెలుగు వారపత్రిక

TELUGU ONLINE DIGITAL NEWS PORTAL & ONLINE CHANEL
Prajavatha-Online Telugu News
http://www.prajavartha.com
వీక్షించండి .. చదవండి... చెప్పండి...

విజయవాడ | తేదీ: 1 - 7 ఏప్రిల్ 2023 | ఎడిటర్ : కొండూరి శ్రీనివాసరావు | సంపుటి : 2 | సంచిక : 43 | పేజీలు : 4, వెల: రూ.5

## దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి శ్రీకారం



**పల్నాడు, నేటి పత్రిక ప్రజావార్త :**

దేశంలో గొప్ప మార్పునకు లింగంగుంట్ల నుంచి శ్రీకారం చుట్టామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రారంభోత్సవం కోసం గురువారం పల్నాడులో పర్యటించిన ఆయన.. లింగంగుంట్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీడాక్టర్ విధానం నేటి నుంచి ప్రారంభిస్తున్నాం. దేశచరిత్రలోనే వైద్యసేవల విధానంలో నూతన విధానానికి శ్రీకారం చుట్టాం. ఈ కాన్సెప్ట్ దేశ చరిత్రలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని సీఎం జగన్ ఆకాంక్షించారు. డాక్టర్ కోసం మీరు ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదు. ఆస్పత్రులు, డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ప్రతి పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదనే ఈ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. ఫ్యామిలీ డాక్టర్‌తో వ్యాధులు ముదరకముందే గుర్తించవచ్చు. విలేజ్ క్లినిక్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశావర్కర్లు ఉంటారు. ప్రతీ 2వేల జనాభాకు ఓ క్లినిక్ ఉంటుంది. మండలానికి రెండు పీహెచ్‌సీలు. ప్రతీ పీహెచ్‌సీలు ఇద్దరు వైద్యులు ఉంటారు. ఒకరు పీహెచ్‌సీలో ఉంటే.. మరొకరు అంబులెన్స్‌లో తిరుగుతుంటారు. వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్‌లను పీహెచ్‌సీలతో అనుసంధానిస్తాం. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయని అన్నారాయన. సాధారణ వైద్య సేవలతో పాటు తల్లులు, బాలింతలకు వైద్య సేవలు ఉంటాయని పేర్కొన్నారు. అన్ని వైద్య సేవలు గ్రామంలో ఇంటి ముంగిటే అందించే గొప్ప పథకం ఇది. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటి వద్దే వైద్యం అందిస్తాం. మందులు ఉచితంగా అందించే గొప్ప కాన్సెప్ట్ ఈ ఫ్యామిలీ డాక్టర్ అని సీఎం జగన్ తెలిపారు.

# '2023-24 జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్' ఆవిష్కరణ

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

'2023-24 జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్'ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నామన్నది సంక్షేమ క్యాలెండర్ ద్వారా సీఎం ముందుగానే ప్రకటించారు. అందుకు అనుగుణంగా లబ్ధిని ప్రభుత్వం అందిస్తోంది. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధి (డీబీటీ, నాన్ డీబీటీ) రూ. 2,96,148.09 కోట్లు. నెలల వారీగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండర్‌లో పొందుపరిచారు. ఆ వివరాలను గమనిస్తే...

-ఏప్రిల్ 2023-జగనన్న వసతి దీవెన, వైఎస్సార్ ఈబీసీ నేస్తం

-మే 2023- వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ (మొదటి విడత), వైఎస్సార్ ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన (మొదటి విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీ తోఫా (మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్స్యకార భరోసా

-జూన్ 2023-జగనన్న విద్యా కానుక, జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ లా నేస్తం (మొదటి విడత), మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి

-జులై 2023-జగనన్న విదేశీ విద్యా దీవెన (మొదటి విడత), వైఎస్సార్ నేతన్న నేస్తం, ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు, జగనన్న తోడు (మొదటి విడత), వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (రెండో త్రైమాసికం)

-ఆగష్టు 2023-జగనన్న విద్యా దీవెన (రెండో విడత), వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ వాహనమిత్ర

-సెప్టెంబర్ 2023-వైఎస్సార్ చేయూత

-అక్టోబర్ 2023-వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్ (రెండవ విడత), జగనన్న



వసతి దీవెన (మొదటి విడత)

-నవంబర్ 2023-వైఎస్సార్ సున్నావడ్డీ-పంట రుణాలు, వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (మూడవ త్రైమాసికం), జగనన్న విద్యాదీవెన (మూడవ విడత)

-డిసెంబర్ 2023-జగనన్న విదేశీ విద్యాదీవెన (రెండవ విడత), జగనన్న చేదోడు, మిగిలిపోయిన లబ్ధిదారులకు లబ్ధి

-జనవరి 2024-వైఎస్సార్ రైతుభరోసా- పీఎం కిసాన్ (మూడవ విడత), వైఎస్సార్ ఆసరా, జగనన్న తోడు (రెండవ విడత), వైఎస్సార్ లా నేస్తం (రెండవ విడత), పెన్షన్ల పెంపు (నెలకు రూ. 3000)

-ఫిబ్రవరి 2024-జగనన్న విద్యా దీవెన (నాల్గవ విడత), వైఎస్సార్ కళ్యాణమస్తు-షాదీతోఫా (నాల్గవ త్రైమాసికం), వైఎస్సార్ ఈబీసీ నేస్తం

-మార్చి 2024-జగనన్న వసతి దీవెన (రెండవ విడత), ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాలు.

## పార్టీ పురోగతిలో ఎన్నో త్యాగాలు: ప్రధాని



**ఢిల్లీ, నేటి పత్రిక ప్రజావార్త :**

నేడు బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈరోజు బీజేపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ జెండాను ఆవిష్కరించిన తర్వాత.. బీజేపీ శ్రేణులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. 'బీజేపీ పురోగతిలో ఎందరివో త్యాగాలు ఉన్నాయి. హనుమాన్ మాదిరిగా కార్యకర్తలు పని చేయాలి. ప్రజాస్వామ్యానికి బారత్ ఓ మాతృక' అని మోదీ పేర్కొన్నారు. నేటి మధ్యాహ్నం 12 గంటలకు బెంగాలీ మార్కెట్లో వాల్ రైటింగ్ క్యాంపెయిన్‌ను జేపీ నడ్డా ప్రారంభించనున్నారు. కాగా, లోక్‌సభలో రెండు సీట్లతో ప్రస్థానం ప్రారంభించి అత్యధికంగా 303 సీట్లతో కేంద్ర ప్రభుత్వాన్ని స్థాపించింది బీజేపీ. ఆర్ఎస్ఎస్ హిందూ జాతీయ వాదం ఎజెండాతో తొలుత జన్‌సంఘ్‌గా ప్రస్థానం ప్రారంభించింది. దేశంలో ఎమెర్జెన్సీ అనంతరం 1980, ఏప్రిల్ 6వ తేదీన బీజేపీగా రూపాంతరం చెందింది.

# చిన్నారికి ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు

వైద్య వృత్తిలో ఉంటూ ఎందరికో
వైద్యసేవలు అందించిన మీ చిన్నారి క్షేమంగా
మీ ఇల్లు చేరుతుంది, క్షేమంగా వెళ్ళి
చిన్నారిని ఆరోగ్యంగా నా దగ్గరకు
తీసుకురండి : మంత్రి ఆర్కే రోజా

- నగరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు
డాక్టర్ మహేష్ ఏడు నెలల కూతురికి
ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

**నగరి, నేటి పత్రిక ప్రజావార్త :**

మంత్రి ఆర్కేరోజా నగరిలోని తమ క్యాంపు కార్యాలయంలో బాధితులకు బుధవారం ముఖ్యమంత్రి సహానిధి చెక్కును అందజేశారు. తమ చిన్నారి బేబి రుద్రాంక్షి (7 నెలలు) బైలియరి అట్రిసియంతో బాధపడుతోందని ఆర్గాన్ మార్పిడి ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించాలని తిరుమల వాస్తవ్యులైన డాక్టర్ కలవగుంట మహేష్ ప్రస్తుతం నగరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తున్నారు వారు మంత్రిని కలిసి విన్నవించారు. వెంటనే స్పందించి సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మంత్రి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నేరుగా విజయవాడలో కలిసి చిన్నారి యొక్క ఆరోగ్యపరిస్తిని స్వయంగా వివరించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారి పాప ఆపరేషన్ కోసం అవసరమైన రూ. 22లక్షల నగదును మంజూరు చేయించారు. బుధవారం నగరిలోని క్యాంపు కార్యాలయంలో చిన్నారి యొక్క తండ్రి డాక్టర్ మహేష్ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కేరోజా పాపకు అవసరమైన వైద్యం చేయించాలని రేలా ఇన్స్టిట్యూట్ అండ్ మెడికల్ సెంటర్, చెన్నై ఆసుపత్రి నిర్వాహకులతో సైతం మాట్లాడామని, పాప ఆరోగ్యంగా తిరిగి ఇంటికి చేరుతుందని, క్షేమంగా వెళ్ళి సంపూర్ణ ఆరోగ్యంతో తమ చిన్నారి రుద్రాంక్షి తో కలిసి రావాలని దీవించారు, డాక్టర్‌గా ఎందరినో ఆదుకున్న మీ పాపకి మంచి జరుగుతుందని వారికి ధైర్యం చెప్పి చెక్‌ను అందజేశారు.



# ఎపి హైకోర్టులో జస్టిస్ గంగారావుకు పుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యం.గంగారావుకు మంగళవారం నేలపాడులో గల రాష్ట్ర హైకోర్టులోని ప్రధమ కోర్టుహాల్లో ఫుల్ కోర్టు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయవాద పట్టా పొందిన జస్టిస్ గంగారావు 1988లో న్యాయవాదిగా నమోదు అయిన పిదప జస్టిస్ బిఎస్ఏ స్వామి వద్ద జూనియర్ న్యాయవాదిగా చేరి ప్రాక్టీసు ప్రారంభించార న్నారు. ప్రభుత్వ న్యాయవాదిగా,కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గాను సేవలందించిన తదుపరి 2017 సెప్టెంబరు 21న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. న్యాయమూర్తిగా జస్టిస్ గంగారావు 8వేల 100 కేసుల్లో తీర్పులు ఇచ్చారని పేర్కొన్నారు.న్యాయమూర్తిగా ఆయన ఇచ్చిన తీర్పుల్లో కొన్ని ప్రత్యేక ల్యాండ్ మార్క్ తీర్పులు కూడా ఉన్నాయని జస్టిస్ మిశ్రా పేర్కొన్నారు.అంతేగాక జస్టిస్ గంగారావు అనేక కమిటీలకు సభ్యునిగా సేవలందించారని అన్నారు.నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఒక మంచి న్యాయమూర్తిని కోల్పోతోందని ఆయన సేవలు హైకోర్టుకు అవసరమని పేర్కొంటూ జస్టిస్ గంగారావు శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో గడవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఆకాంక్షించారు. న్యాయమూర్తిగా పదవీ విరమణ చేస్తున్నజస్టిస్ గంగారావు మాట్లాడుతూ 1971-76 మధ్య అనంతపురం జిల్లా పత్తికొండలో తన పాఠశాల విద్య సాగిందని, 1987లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లా డిగ్రీ పూర్తి చేసి 1988లో న్యాయవాదిగా ఎన్రోల్ అయి బిఎస్ఏ స్వామి వద్ద తన న్యాయవాద వృత్తిని ప్రారంభించినట్టు గుర్తు చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అసిస్టెంట్ జిపిగా, జిపిగా, కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా తదుపరి న్యాయమూర్తిగా పనిచేసే అవకాశం కలిగిందన్నారు. తన కేరీర్ లో ఎంతో మంది సీనియర్ న్యాయ మూర్తులు, జూనియర్ న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు అందరూ తనకు ఎంతో సహాయ సహకారాలను అందించినందుకు వారందరికీ పేరుపేరున జస్టిస్ గంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వ్యక్తులు వస్తుంటారు పోతుంటారు కాని వ్యవస్థ అనేది శాశ్వతమని కావున న్యాయవాద వృత్తిని చేపట్టే ప్రతి న్యాయవాది వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తగిన సత్వర న్యాయసేవలను అందించేందుకు ప్రయత్నం చేయాలని జస్టిస్ గంగారావు సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్ మాట్లాడుతూ జస్టిస్ గంగారావు న్యాయవాదిగా,ప్రభుత్వ న్యాయవాదిగా,కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ గా ప్రస్తుతం న్యాయమూర్తిగా వివిధ హెూదాల్లో పనిచేసి ప్రజల న్యాయవాదిగా నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి మట్లాడుతూ 1961 ఏప్రిల్ 8న అనంతపురం జిల్లాలో జన్మించిన జస్టిస్ గంగారావు 1987లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొంది వివిధ హెూదాల్లో పనిచేసిన తదుపరి 2017 సెప్టెంబరు 21 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. ఎల్లపుడూ చిరునవ్వుతో చురుకుగా ఉండే జస్టిస్ గంగారావు తన పదవీ కాలంలో అనేక విప్లవాత్మకమైన తీర్పులను ఇచ్చారని గుర్తు చేశారు.ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు మాట్లాడుతూ జస్టిస్ గంగారావు సామాన్యుల న్యాయమూర్తి గా పేరు తెచ్చుకున్నారన్నారు. డిప్యూటీ సొలిసిటర్ జనరల్ హరనాధ్ మాట్లాడుతూ జస్టిస్ గంగారావు శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగిరెడ్డి, రిజిస్ట్రార్లు, రిజిస్ట్రార్ జనరల్, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోయేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# రూ.380 కోట్లకు పెరిగిన అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం

- జూలై నాటికి పూర్తి కానున్న విగ్రహ నిర్మాణం
- మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**



బీఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, అంబేద్కర్ నిర్మాణ కమిటీ ఛైర్మెన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరుగుతున్న స్మృతివనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున అంబేద్కర్ స్మృతివనం పనులను సమీక్షించారు. ఈ సందర్భంగానే నాగార్జున మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో మారుమూలన రూ.100 కోట్ల వ్యయంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని చెప్పారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ లో వేల కోట్ల రుపాయల విలువైన పీడబ్ల్యుడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతివనం నిర్మాణానికి కేటాయించడంతో పాటుగా రూ.268 కోట్ల ను మంజూరు చేసారని తెలిపారు. అయితే స్మృతివనం లో చిరస్థాయిగా నిలిచిపోయేలా మరికొన్ని భవనాలను నిర్మించాలని, స్మృతివనం ప్రాంగణాన్ని అత్యాధునిక పద్ధతుల్లో సుందరీకరించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ.106 కోట్లను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇది కాకుండా పురపాలక శాఖ కూడా మరో రూ.6 కోట్లను స్మృతివనం పనులకు మంజూరు చేసిందని ఈ లెక్కన ప్రస్తుతం అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం రూ.380 కోట్లకు చేరిందని వివరించారు. విగ్రహావిష్కరణ పూర్తయ్యే సమయానికి అంచనా వ్యయం రూ.400 కోట్లు దాటే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా స్మృతివనం పనులు చరిత్రలో మిగిలిపోయేలా చేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించడం తో దేశంలో మరెక్కడా లేని విధంగా ఈపనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణం హరియాణలో జరుగుతుండగా దానికి సమాంత రంగా పీడబ్ల్యుడీ గ్రౌండ్స్ లో స్మృతివనం పనులు రాత్రీ పగలూ జరుగుతున్నాయని జరుగుతున్నాయ న్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాటికి స్మృతివనం పనులను పూర్తి చేయాలనుకున్నా అనివార్యకారణాలతో జూలై నాటికి స్మృతివనం పనులను పూర్తి చేసి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని నాగార్జున తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, సందర్శకులకు ఒక మంచి అనుభూతిని కలిగించే విధంగా అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన అంశాలను ప్రదర్శించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. స్మృతివనంలో భాగంగా నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణపనులను వేగవంతం చేయాలని, మరింత ఎక్కువ మంది కార్మికులను ఈ పనుల్లో వినియో గించాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహ శిల్పి నరేష్ విగ్రహ నిర్మాణపనుల పురోగతిని వివరించారు. ఏపీఐఐసి అధికారులు స్మృతివనం పనుల ప్రగతిని పీపీటీ ద్వారా ప్రదర్శించారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జి.జయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కే.హర్షవర్ధన్, ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపుర్, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్, ఏపీఐఐసి సిఇ నరసింహారావు, కేపీసీ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరించి పున: ప్రారంభించబడిన వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
విజయవాడ, గాంధీనగర్‌లో సుమారు 89 సంవత్సరాల చరిత్ర కలిగిన వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం (రంగస్థలం) ఆధునీకరించబడి శనివారం పున: ప్రారంభించబడింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఎస్.వి.సత్యనారాయణ కళావేదికను ప్రారంభించి మాట్లాడుతూ కళలు, కళాకారులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విలువతో కూడిన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రంథాలయ ఆధునిక భవనాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావి శారద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పరిశోధకులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. గ్రంథాలయం అధ్యక్షులు దోగిపర్తి శంకర్రావు మాట్లాడుతూ సాహితీ కళారంగాల వేదిక విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయం అని అన్నారు. హనుమంతరాయ గ్రంథాలయాన్ని ఆధునీకరించి ప్రజలకు మరింత చేరువ చేశామన్నారు. రూ.30 లక్షలతో ఆడిటోరియాన్ని ఆధునీకరించి కళాకారులకు, కళాసంస్థలకు అందుబాటులోకి తీసువచ్చామని తెలిపాయి. గ్రంథాలయానికి, కళావేదికకు పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. అతి తక్కువ రుసుముతో రంగస్థలం వేదిక కళాకారులకు ఇవ్వడం జరుగుతుందని పాలక వర్గం అన్నారు. కార్యక్రమం అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. స్వాగత నృత్యం అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ కామినేని పట్టాభి రామయ్య, వంశీరామరాజు, డాక్టర్ కె.ధర్మారావు, నల్లూరి వెంకటేశ్వర్లు, రంగస్థల నటుడు సంజీవి, శ్రీ హనుమంతరాయ గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. రామ్‌ప్రసాద్, కార్యదర్శి నీలం దుర్గారావు, కోశాధికారి మహబూబ్ ఆజాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుంటూరు సుభాని హొటల్ రెండవ బ్రాంచ్ ప్రారంభం




**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
నగరంలో గుంటూరు సుభాని హొటల్ నూతనంగా రెండవ బ్రాంచ్ ఎస్ఎస్ కన్వెన్షన్ దగ్గర, డా॥ వై.వి.రావు హాస్పటల్ రోడ్, ఎం.జి.రోడ్డు, విజయవాడనందు ప్రారంభించబడింది. ఆదివారం ప్రారంభించబడిన సందర్భంగా హొటల్ మేనేజర్ జి.మాధవీలత మాట్లాడుతూ మా హొటల్ యజమాని, నిర్వాహకులు విజయభాస్కర్ మా కస్టమర్ల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని నాణ్యతా ప్రమాణాలు మరియు పరిశుభ్రతను అనుసరిస్తారని తెలిపారు. మా సంస్థ హలాల్ మరియు ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫై చేయబడిందన్నారు. మేము అన్ని ఆహార పదార్థాల తయారీకి స్వచ్ఛమైన నెయ్యి, సన్‌ఫ్లవర్ రిఫైన్డ్ ఆయిల్, తాజా మాంసం మరియు కూరగాయలను మాత్రమే ఉపయోగిస్తామన్నారు. మేము స్వచ్ఛమైన నెయ్యితో కట్టెల పొయ్యి మీద వండిన చికెన్ బిర్యాని మరియు మటన్ బిర్యాని, కిచిడి/రాగి సంగటి నాటుకోడి, నెల్లూరు చేపల పులుసు, తలకాయ, మటన్ కబాబ్, పరోటా/దోశతో చికెన్/పాయ, మటన్/నాటుకోడి కర్రి, తదితర వంటకాలతోపాటు కర్డ్ రైస్, పెరుగు, లస్సీ, శీతలపానీయాలు కూడా లభ్యమవుతాయన్నారు. ఆన్‌లైన్ ఆర్డర్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. ఆటోనగర్‌లోని మొదటి బ్రాంచిని అభిరుచిగల కస్టమర్ దేవుళ్ళు ఆదరిస్తున్నారని ఈ రెండు బ్రాంచిని కూడా ఆదరించాలని కోరారు. భవిష్యత్‌లో మరిన్ని బ్రాంచ్‌లు ప్రారంభించే ఆలోచనలో వున్నట్లు తెలిపారు. సరికొత్త రుచులతో, అతి తక్కువ ధరలతో, నాణ్యమైన వివిధ రకాల వంటకాలను అందిస్తున్నామని నగరవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# విజయవాడ నగరంలో బాహుబలి ఎగ్జిబిషన్ సందడి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
నగరంలో శాతవాహన కాలేజీ మైదానంలో భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసిన బాహుబలి ఎగ్జిబిషన్‌ను సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ప్రారంభించారు. సినిమాలకే పరిమితమైన సెట్టింగ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనిత ట్రేడ్‌ఫెయిర్ ఆధ్వర్యంలో శాతవాహన కాలేజీ ప్రాంగణంలో బాహుబలి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారని తెలియజేశారు. సెంట్రల్ నియోజవర్గం ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. తదనంతరం ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన బాహుబలి సెట్టింగ్లను పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు బాహుబలి సినిమా సెట్టింగ్ చూడాలంటే హైదరాబాదు వెళ్లవలసిన పరిస్థితి వచ్చేదని ఇప్పుడు బాహుబలి సెట్టింగ్‌లతో నగరంలోనే ప్రారంభించారని తెలియజేశారు.

అచ్చు గుద్దినట్టు బాహుబలి సినిమాలోని శివగామి సింహాసనం, సైనికులు ప్రభాస్ సైనిక వేషధారణ వంటి అనేక చిత్రాలతో ఎగ్జిబిషన్ ఆహుతులను అలరిస్తున్నదని చెప్పారు. తదనంతరం నిర్వాహకులు ఎన్ గోపీనాథ్ బాహుబలి సెట్టింగ్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి నగరవాసుల కోసం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని ఎగ్జిబిషన్లోని సెట్టింగులు చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతగానో ఆకట్టు కోవడంతోపాటు ఆశ్చర్య చెకితులను చేస్తాయని ఆయన పేర్కొన్నారు. బాహుబలి ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్, కొలంబస్, టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ.. ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు. పాఠశాలలో కళాశాలలో ఇంకొక పక్షం రోజుల్లో ముగిసి ఉండటంతో ఈ బాహుబలి ఎగ్జిబిషన్ నగరవాసులను ఎంతగానో అలరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్ కుక్కల అనిత, శాతవాహన కాలేజ్ కరెస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ, నిర్వాహకులు భాను, కిరణ్, అడపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన 12 కాలేయ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన మణిపాల్ హాస్పిటల్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
మణిపాల్ హాస్పిటల్ సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో కాలేయ మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా శనివారం నగరంలో ఒక ప్రైవేటు హొటల్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో మణిపాల్ హాస్పిటల్ విజయవాడ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో కాలేయ చికిత్సకు సంబంధించి కావలసిన వైద్య సదుపాయాలు అన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని వైద్య నిపుణులు, పారా మెడిక్స్ టీంలు 24 గంటలూ అందుబాటులో ఉన్నారని, భారతదేశంలో సుమారు 50వేల మంది కాలేయ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు కేవలం 25 కాలేయ మార్పిడి కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. ఇవి సంవత్సరా నికి 800 నుండి 1,000 మార్పిడిని నిర్వహిస్తున్నాయి మణిపాల్‌లో అందుబాటు లోకి వచ్చిన అధునాతన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఆపరేషన్లకు 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని ప్రభుత్వం సి.ఎం. ఆర్.ఎఫ్ కింద పది లక్షల వరకు సాయం అందిస్తుందన్నారు. 12 మందికి విజయవంతంగా కాలేయ మార్పిడి చికిత్స చేశామని అన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ మణిపాల్ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమయిన కాలేయ శస్త్రచికిత్సలను పూర్తి చేశాం. ముఖ్యంగా మరణాంతర కాలేయ మార్పిడి, కాలేయ దాతల ద్వారా చేసే మార్పిడి క్యాన్స ర్లకు లివర్ రెసెక్షన్లు, పోర్టల్ వెయిన్ థ్రాంబోసిస్ కోసం మార్పిడి. చిన్న వయసు వారిలో కాలేయ మార్పిడి నిర్వహించామన్నారు. కాలేయ వ్యాధి నాణ్యమైన చికిత్సకు సరైన నిపుణుల బృందం మౌలిక సదుపాయాలు అవసరం కాలేయ మార్పిడి అనేది సంక్లిష్టమయిన డిమాండ్ ఉన్న శస్త్రచికిత్స ఇప్పటి వరకు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స కోసం రోగులు ఇతర రాష్ట్రాల వైపు చూసే వారు కీలకమైన కాలేయ శస్త్ర చికిత్సలు మణిపాల్ హాస్పిటల్- సౌత్ ఏషియన్ భాగస్వామ్యంలో ఇక్కడే చేస్తున్నాం లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ పై ప్రజల్లో ఉన్న వివిధ అపోహలు కూడా తొలగించుకోవాలి. చివరి దశకు చేరుకున్న వారికి కూడా అధునాతన కాలేయ మార్పిడి పద్ధతుల ద్వారా అద్భుతమయిన చికిత్స లు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉత్తమ్ శర్మ, ఇతర విభాగాల డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోయ, వాల్మీకి, బెంతూ, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి : అనుముల వంశీకృష్ణ



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**
బోయ, వాల్మీకి, బెంతూ, ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ వైకాపా ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని తక్షణం ఉపసంహరించుకో వాలని ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు తీర్మానం చేశారు. శుక్ర వారం గాంధీనగర్లోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివాసి మేధావుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదివాసీ మేధావుల వేదిక వ్యవ స్థాపక అధ్యక్షులు అనుముల వంశీకృష్ణ మాట్లాడుతూ సుమారు 60 లక్షల మంది ఉన్న వాల్మీకి, బోయలను ఎస్సీ జాబితాలో చేరిస్తే గిరిజనులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్రం అయినా దీనిపై కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు నిమ్మక జయరాజు, సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ఆది వాసీలకు వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్టీ జాబితాలలో చేర్చుటకు అర్హతులేని బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాలచట్టవిరుద్ధమైన ప్రతిపాదనను కేంద్రం వెంటనే కలుగజేసుకుని వెనుకకు పంపించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్వప్నకుమారి, పి.బొజ్జప్ప, వంతూ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గంలో తన్నీరు రామాంజనేయులు పర్యటన



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**
బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు రామాంజనేయులు మైల వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి బిసి సామాజిక వర్గం లోని పనిచేస్తున్న వివిధ చేతివృత్తుల పనివాళ్ళు కలిశారు సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి తన్నీరు. రామాంజనేయులు ఇటుక బట్టీల యూనియన్ ప్రెసిడెంట్ బాబురావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ కులాలకు చెందిన బీసీలు చాలామంది చేతి పని వారు ఉన్నారని పని వారిలో వృద్ధాప్యంలో ఉన్న వారు అనారోగ్యంతో ఉన్నవాళ్లు కూడా ఉన్నారని వాళ్ళను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని వారి పిల్లల విద్యాభ్యాసంలో ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్న వారు కార్పొరేట్ స్కూల్లో కాలేజీలు వారు వాళ్ళని గుర్తించి ఆదుకోవాలని ఆ దిశగా బీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు రామాంజ నేయులు తమ ప్రయత్నం చేస్తానని నియోజకవర్గంలో ఇటుక బట్టీలలో పని చేస్తున్న వారిసమస్యలు కొన్ని యూనియన్ ప్రెసిడెంట్ బాబురావు దృష్టికి తీసుకెళ్లగా ఇటుగా బట్టీలు లో పనిచేస్తున్న కార్మికులందరినీ తమ కుటుంబ సభ్యులు లాగా అన్ని బట్టీల యజమానులు వారి బాగోగులు చూడా లని ఆ దిశగా అందరూ ప్రయత్నం చేయాలని అన్నారు

# సమ సమాజమే ధ్యేయంగా "ప్రజా సేవ అంకిత్ పార్టీ"



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**
కుల మతాలకు, రాజకీయాలకు అతీతముగా ప్రతీ కుటుంబానికి కనీస వసతులు కల్పించాలని, ఎస్సీ, బీసీ, ఓసీ సామాజికవర్గాల వారిని అదే వరుసలో ముఖ్యమంత్రులను చేయడం ద్వారా వారలకు రాజ్యాధికారం కల్పిం చాలనే ఉద్దేశ్యంతో స్వార్ధరహితంగా ప్రజా సేవ అంకిత్ పార్టీ ఏర్పాటు చేయడమైనదని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.ఎస్.ఎస్.ఎస్ మూర్తి తెలిపారు. ఆదివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌నందు పార్టీ నిర్వహించిన పార్టీ సభ్యుల సమావేశం జోనల్ వారీగా పార్టీ సమన్వయ కర్తలను ఏర్పాటుచేసి వారికి నియామక పత్రములు అందచేయడం జరిగిందని ప్రెసిడెంట్ మూర్తి తెలిపారు. పార్టీ అధికారంలోనికి వచ్చిన మొదటి సంవత్సరమే, ఉద్యోగం లేని ప్రతీ కుటుంబానికి ఒక ఉద్యోగం యిచ్చుట ద్వారా ప్రజలకు కనీస అవసరాలు అయిన తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట కల్పించాలని, అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి డబల్ బెడ్‌రూమ్ గృహము కట్టించి యిచ్చుట ద్వారా ప్రతీ కుటుంబానికి గూడు ఏర్పాటు చేయాలని, రైతును మునుపటిలా రైతే రాజు అనిపించాలని, ఉచిత విద్య, వైద్యం, కల్పించాలనే ముఖ్య ఆశయాలతో పార్టీ ఏర్పాటు చేయుట జరిగిందని మూర్తి తెలిపారు. యీ సందర్బంగా పార్టీ మానిఫెస్టో విడుదల చేయుట జరిగింది. బి.హెచ్.సుమిత్రానందన్ వారిని పూర్వపు పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల సమన్వయ కర్తగాను, డి.నరేంద్రసాయి, గుంటూరు వారిని కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల సమన్వయ కర్తగాను, ఎం.భరద్వాజ అనంతపురం వారిని రాయలసీమ జిల్లాల సమ న్వయకర్తగా, షేక్ సుభాని గుంటూరు వారిని రాష్ట్ర పార్టీ మైనారిటీ విభాగం ప్రెసిడెంట్ గాను, కె బులెయ్య మైలవరము నియోజకవర్గ పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా, యు.రామకృష్ణ వారిని విజయనగరం జిల్లా గజపతి నగరం నియోజకవర్గ ఇంచార్జి గాను నియమించి వారికి నియామక పత్రాలు అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా పార్టీ ఆశయాలు అమలు జరుపుట భాగంలో ప్రజాసేవ అంకిత్ పార్టీ రాష్ట్రములో ప్రతీ గ్రామములో ప్రజల స్థితిగతులు, వారి సమ స్యలు తెలుసుకోవడానికి సర్వే కార్యక్రమం నిర్వహించాలని పార్టీ తీర్మానం చేయుట జరిగిందని మూర్తి తెలిపారు. పార్టీ అభిమాని, పార్టీ శ్రేయోభిలాషి ఫణికుమార్ వారి అమూల్యమైన సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవ అంకిత్ పార్టీ వివిధ జిల్లాల నుండి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.

## సకాలంలో పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు

**- రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్**

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాల ప్రింటింగ్ కు అవసరమైన పేపర్ ను సరఫరా చేసే విషయమై తమిళనాడు న్యూస్‌ప్రింట్ & పేపర్స్ లిమిటెడ్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సాయికుమార్‌తో బుధవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ భేటీ అయి పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే పాఠ్యపుస్తకాల ప్రింటింగ్ కు అవసరమైన 15,711 మెట్రిక్ టన్నుల పేపర్ సరఫరా కోసం తమిళనాడు న్యూస్ ప్రింట్ & పేపర్స్ లిమిటెడ్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోగా ఇప్పటివరకు 5,918 మెట్రిక్ టన్నుల న్యూస్ ప్రింట్ సరఫరా చేసినట్లు తెలిపారు.



ఏప్రిల్ 30వ తేదీలోగా మరో 4,000 మెట్రిక్ టన్నులు, మే 10వ తేదీ నాటికి మిగిలిన పేపర్ ను సరఫరా చేస్తామని సీఎండీ సాయికుమార్ తెలిపినట్లు ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభ సమయానికి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

# "అందరికీ ఆరోగ్యం " అంశంపై జరిగిన 1214వ ఆరోగ్య సదస్సు వివరాలు

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
"ప్రజలు, ప్రభుత్వం కలిసికట్టుగా కృషి చేసినప్పుడే ప్రజారోగ్యం వెలుగొందుతుంది. ఆరోగ్యంగురించి ప్రజలలో చైతన్యం రావాలి. ప్రభుత్వం కూడా ప్రజారోగ్యం గురించి పూర్తి శ్రద్ధ పెట్టాలి. అప్పుడే ఈసంవత్సరం ప్రపంచ ఆరోగ్యం సంస్థ నినాదం "అందరికీ ఆరోగ్యం" అనేది సాకారం అవుతుంది" అని ప్రముఖ ఫిజీషియన్ డా॥ పి. గురుప్రసాద్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హెరీమ్లో డా?సమరం అధ్యక్షతన శుక్రవారం ప్రపంచఆరోగ్యం దినోత్సవం సందర్భంగా జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయనప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన థీమ్ "అందరికీఆరోగ్యం" అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యం అంటే ఇక ముందు ఎవరికీ ఏజబ్బులూ రావని కాదన్నారు. ప్రజలు, ఆరోగ్యం గురించి అవగాహన పెంపొందించు కుంటే చాలావరకు ఆరోగ్యంమెరుగవుతుందన్నారు. ఎన్నో వ్యాధులు నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, ఆహార కాలుష్యం వల్ల కలుగుతాయన్నారు.వాటిని నివారించడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత అన్నారు. ఆరోగ్య రక్షణ విషయంలో ప్రజలు ఎవరిమటుకు వారుశ్రద్ధ వహిస్తే ఎంతో సుఖంగా ఉండవచ్చన్నారు. ఎవరి ఆరోగ్యమైనా వాళ్ళ చేతుల్లోనేఉందన్నారు. ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్ భుజించడం ఎన్నో అనారోగ్యా లకి మూలం అన్నారు. వాటికి దూరంగా ఉంటే ఆరోగ్యం విషయంలో ఎంతో రక్షణ చేకూరుతుందన్నారు. ఈనాడు స్థూలకాయం ఎన్నో వ్యాధులకి మూలం అవుతోందన్నారు. ప్రజల జీవనశైలి గురించి శ్రద్ధ వహిస్తే స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, మెదడుజబ్బులు, మూత్రపిండాల జబ్బులు, కేన్సరు ఇలా అనేక జబ్బులు రాకుండా చేసుకోవచ్చన్నారు. వ్యాధి చికిత్స కన్నా వ్యాధినివారణ మిన్న అన్నారు. వ్యాధి నివారణ గురించి ప్రజలలో అవగాహన ఉన్నట్లయితే అతి తేలికగా ఎన్నో వ్యాధులని నివారించవచ్చన్నారు. ప్రభుత్వం కూడా ఆరోగ్య రక్షణ విషయంలో, వైద్య సహాయం విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. అందరికీ అందుబాటులో వైద్య సదుపాయాలు ఉంచాలన్నారు. అప్పుడే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశించిన "అందరికీఆరోగ్యం" అనేది సులభం అవుతుందన్నారు. డా మారు వందన సమర్పణ చేసారు. సదస్సులో పాల్గొన్న అనేకమందిపలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.



# బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి : బోను దుర్గ నరేష్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

బీసీలను ఏ రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేసినా వారి ఆగ్రహావేశాలు చవి చూడవలసి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ హెచ్చరించారు. బీసీలకు జనాభా లెక్కల ప్రకారం అన్నీరంగాల్లో రావల సిన సీట్లు, రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కోరారు. తమ న్యాయ పరమైన కోర్కెలు నెరవేరే వరకు ఢిల్లీలో నిరసనలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లడుతూ బీసీల జనగణన జరగాలని ఢిల్లీలో ఈ నెల మూడు, నాలుగు తేదీలలో నిరసనలకు పిలుపు ఇచ్చినట్లు చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు నల్గోవ తేదీన పార్లమెంట్ ముట్టడిస్తామని అన్నారు..బీసీ ల కులగణన చేస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు కుల గణన చేయటం లేదని ప్రశ్నంచారు. బీసీ ల జనగణన చేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమిటని ప్రశ్నించారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో బీసీలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కేంద్రాన్ని అయన డిమాండ్ చేశారు. బీసీల మీద చిత్తశుద్దితో కృష్ణయ్యకి రాజ్యసభ సీటు ఇచ్చి చట్టసభలలో పోరాడండి అని సహకరించిన నాయకుడు సీఎం జగన్ అని గుర్తు చేశారు. న్యాయబద్దంగా బీసీలకు రావలసిన సీట్లు కేటాయించాలని అయన కోరారు. రాజకీయ పార్టీలు బీసీల ఆగ్రహావేశాలకు గురికావొద్దని అయన హెచ్చరిం చారు. బీసీలకు అండగా నిలిచిన పార్టీలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా మని అయన స్పష్టం చేశారు. అదేవిధంగా తాను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితుడు అవుతున్న సమాచారం తెలిసి కొంతమంది అల్లర చిల్లరగా వ్యవహరిస్తూ సంఘంలో తనకు సహకరిస్తున్న వారినీ వేదిస్తు న్నట్లు చెప్పారు. అలాంటి వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. సంఘం మహిళలను సోషల్ మీడియాలో ఎవరు వేధించిన గట్టి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండే జ్యోతి, ఎన్.టి.ఆర్.జిల్లా అధ్యక్షులు వరప్రకాష్, యువజన విభాగం నగర అదక్షులు కిరణ్, ప్రచార కమిటీ సభ్యులు దినేష్, నగర మహిళ అధ్యక్షురాలు యస్.కే.నాగుర్ బి, యస్ కే.తాహిరా, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సైనిక సంక్షేమ నిధికి స్వయం సహాయక సభ్యుల సహకారం మరువలేనిది

**– సైనిక సంక్షేమ నిధికి విరాళాలు అందించి సైనిక కుటుంబాలను ఆదుకోండి : జిల్లా కలెక్టర్ డిల్లీరావు**



విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :

దేశం కోసం ఆహర్నిసలు సేవలు అందింస్తూ విధి నిర్వహణలో అటుపోట్లను ఎదుర్కొంటున్న సైనిక సంక్షేమ నిధికి స్వయం సహాయక బృందాల సభ్యులు విరాళాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని, వీరిని స్పూర్తిగా తీసుకుని సైనిక సంక్షేమ నిధికి విరాళాలు అందించి సైనిక కుటుంబాలను అదుకునేందుకు కలెక్టర్ డిల్లీరావు కోరారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో సోమవారం జిల్లాకు చెందిన స్వయం సహాయక బృందాల సభ్యులు అందించిన విరాళానికి సంబంధించిన చెక్‌ను జిల్లా సమాఖ్య సభ్యులు జిల్లా కలెక్టర్ డిల్లీరావుకి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలను అర్పించి అమర వీరుల్కెన సైనిక కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వయం సహాయక బృందాలు మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అందించిన సహకారాన్ని వినియోగించుకుంటూ సంపాధించిన దానిలో కొంత సంక్షేమ నిధికి విరాళంగా అందించేందుకు స్వచ్చందగా ముందుకు వచ్చినందుకు స్వయం సహాయక బృందాలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. జిల్లాకు చెందిన 25,097 స్వయం సహాయక సంఘాల జిల్లా సమాఖ్య సభ్యులు 7 లక్షల 62 వేల 892 రూపాలయ సాయుధ దళాల పతాక నిధికి విరాళ చెక్కును అందించిన వారి దాతృత్వాన్ని స్పూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. దేశ రక్షణ, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు భారత జవానుల ధైర్యసాహసాలు తెగువకు జాతి యావత్తు గర్విస్తుందన్నారు. ఆయా సమయాలలో ఎంతో మంది జవానులు వీరమరణం పొందరన్నారు. మనం స్వేచ్చంగా జీవించగలుగుతునామంటే అందుకు కారణం భారత సైనికుల రక్షణే కారణమన్నారు. దేశ రక్షణలో పాటుపాడుతున్న ప్రతి సైనికునికి మనం ఎంతో రుణపడి ఉన్నామన్నారు. వీర మరణం పొందిన సైనికుల తల్లిదండ్రులు, వితంతువు అయిన భార్య పిల్లలకు మనకు తోచిన రీతిలో స్పందించి విరాళాలు అందించడం ద్వారా కొంత మేరకు లోటు తీర్చగలిగే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్చందంగా విరాళాలు అందించేందుకు ముందుకు వచ్చేవారు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎన్టీఆర్ జిల్లా విజయవాడ జిల్లా సైనిక సంక్షేమ అధికారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఖాతా 62067742138 ఐఎఫ్ఎస్సి కోడ్ ఎస్‌బిఐఎన్ 0020899 ద్వారా నేరుగా తమ విరాళాలు అందించవచ్చునని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. జిల్లా కలెక్టర్ ద్వారా సైనిక సంక్షేమ నిధికి డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శ్రీనివాస్, డిపియం యం సునీత లక్ష్మి, జల్లా సమాఖ్య అధ్యక్షులు కె. సీత కార్యదర్శి కె. రాణి, కోశాధికారి పిజ లియోనా పాల్గొన్నారు.

# పేదల కోసం ఎన్నెన్నో పథకాలు అమలు చేస్తున్న జగనన్నను మీ తోబుట్టువుగా ఆదరించండి : మంత్రి జోగి



**చెన్నూరు (పెడన), నేటి పత్రిక ప్రజావార్త :**

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మంగళవారం పెడన మండలం చెన్నూరు గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించి వైయస్సార్ ఆసరా పథకం మూడో విడత నమూనా చెక్కులు పంపిణీ జేశారు. చెన్నూరు, చేవంద్ర, ఉరివి, కమలాపురం, కొంగచర్ల గురువిందగుంట, కొప్పల్లి, లంకల కలవగుంట గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహించిన ఈ సమావేశంలో ఈ 8 గ్రామాలకు సంబంధించి 244 గ్రూపులకు చెందిన 2425 మంది సభ్యులకు 2.43 కోట్లు, కాగా పెడన మండల పరిధిలో 790 గ్రూపులకు చెందిన 7,851 మంది సభ్యులకు 6.78 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నా మహిళ స్వయం సహాయ సంఘాలకు రుణమాఫీ గావించి డబ్బులు వేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నే అన్నారు. 2019లో అప్పటివరకు డ్వాక్రా మహిళ గ్రూపులకు ఉన్న అప్పు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి, ముఖ్యమంత్రి కాగానే వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి, ఇప్పటివరకు రెండు విడతలుగా మహిళలకు డబ్బులు వేసి, ఇప్పుడు మూడో విడత పంపిణీ చేస్తున్నట్లు, జగనన్న మాట ఇస్తే ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి అంటూ మంత్రి కొనియాడారు.

డబ్బు శాశ్వతం కాదు, విద్యా విజ్ఞానం శాశ్వతం, విద్య ద్వారానే పేదరికం నిర్మూలన సాధ్యమని నమ్మిన వ్యక్తి జగనన్న, గ్రామాలలో ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులో లేని పరిస్థితులలో జగనన్న నిరుపేదలు కూడా ఇంగ్లీష్ మీడియంలో చదువుకుని ఎదగాలని, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందజేసి సీబీఎస్ఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సంసిద్ధం చేస్తున్న విషయం గుర్తు చేశారు. పౌష్టికాహారంతో కూడిన జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తూ ఇటీవల మరో పోషకాహారం రాగిజావను కూడా చేర్చారని అన్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి రాష్ట్రంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అమలుకు శ్రీకారం చుడుతున్నారని అన్నారు. గ్రామాల్లో హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేసి 14 రకాలైన వైద్య పరీక్షలు, 67 రకాల మందులు అందుబాటులో ఉంచారు, ఇవన్నీ మీరు తెలుసుకోవాలి అన్నారు. జగన్ అందిస్తున్న పథకాలన్నీ వినియోగించుకొండని సూచించారు. ఏ ఇబ్బంది వచ్చినా నాకు ఫోన్ చేయండి 98480 47522 నెంబరు ఫీడ్ చేసుకోండి. నెంబర్ బిజీ వస్తే మిస్డ్ కాల్ ఇవ్వండి లేదా మెసేజ్ పెట్టండి. తిరిగి ఫోన్ చేసి మీ ఇబ్బందులు తెలుసుకొని చేతనైన సాయం చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. యువ నాయకులు జోగి రాజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని, మీ పిల్లలకు చెప్పండి, బాగా చదివించండి అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఎంపీపీ రాజులపాటి వాణి, ఎంపీపీ ప్రత్యేక ఆహ్వానితులు అచ్యుతరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు బైరవలింగం, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీవో డి సుబ్బారావు, వెలుగు సిబ్బంది, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు

# ఈనెల 20వ తేదీలోగా సర్వే రాళ్లను నాటాలి



**మచిలీపట్నం, నేటి పత్రిక ప్రజావార్త :**

జిల్లాలో రి సర్వే పూర్తయిన 102 గ్రామాల్లో ఈనెల 20వ తేదీలోగా సర్వే రాళ్లను నాటాలని, వెబ్ ల్యాండ్ డేటా వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డా.అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు తో కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి రీ సర్వే, భూ హక్కు పత్రాలు, స్పందన అర్జీల పరిష్కారం తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రి సర్వే కార్యక్రమం జిల్లాలో తొలి దశలో 102 గ్రామాల్లో విజయవంతంగా పూర్తి అయిందని అందులకు కృషిచేసిన అధికారులు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలో రీ సర్వే పూర్తయిన 102 గ్రామాల్లో ఇప్పటివరకు 38,373 సర్వే రాళ్లను నాటించారని, ఇంకనూ 36,074 సర్వేరాళ్ళను నాటించాల్సి ఉందన్నారు.వాటిని ఈనెల 20వ తేదీలోగా నాటించాలన్నారు. అలాగే వెబ్ ల్యాండ్ 2.0 డేటా వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పద్ధతిలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలన్నారు. భూహక్కు పత్రాలకు సంబంధించి 29వేలకు గాను ఇంకా పెండింగ్ లో ఉన్న 8వేల రికార్డులు త్వరగా పూర్తిచేసి భూ హక్కు పత్రాలు పంపిణీకి సిద్ధం యాలన్నారు.ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ విషయాలు గ్రహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో గ్రామాల వారీగా లంకల భూముల పంపిణీకి కూడా త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ అసైన్మెంట్ భూముల వివరాలను సిద్ధం చేయాలన్నారు. అనాధీన భూములను ఒకసారి పరిశీలించాలన్నారు.స్పందన అర్జీలు మరలా రాకుండా సరైన చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి జిల్లా రిజిస్టర్ ఉపేంద్ర రావు మాట్లాడుతూజిల్లా విభజన అయిన తర్వాత జిల్లా కలెక్టర్ చొరవతో 18,235 ఎకరాలను 22-ఏ-1-ఈ పరిధి నుంచి తప్పించి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసి ఆయా కుటుంబాలను ఆదుకున్నందుకు రిజిస్ట్రేషన్ శాఖకు ఇటీవల ఐదు కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని కొనియాడుతూ జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా విభజన తర్వాత జిల్లా కలెక్టర్ గా ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రశంసిస్తూ రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సర్వేభూ రికార్డుల ఏడి గోపాల రాజా, ఉయ్యూరు, గుడివాడ ఆర్డీవోలు విజయకుమార్, పద్మావతి, పలువురు తహసిల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై పరిష్కారించాలని కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే వినతి



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే ఇచ్చిన పిలుపు మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించారు. విజయవాడ అర్బన్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు మంగళవారం ఆయన కాంప్ కార్యాలయంలో యూనియన్ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన తర్వాత కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు .ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇచ్చిన ఉన్నతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ నాయకులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాజు, అర్బన్ నాయకులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి నాగరాజు, దారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలు...**

కొత్త అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలి. బస్ పాస్ లను తక్షణమే మంజూరు చేయాలి. అక్రిడేషన్ కమిటీలో యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రతి మండలంలో 100 పత్రికలు అనే నిబంధనలను అక్రిడేషన్ మంజూరుకు తొలగించాలి. కొత్తగా ఇచ్చిన జీవోలో ఐటీ రిటర్న్ వంటి అసంబద్ధ నిబంధనలను తొలగించి కొత్త జీవోను ఇవ్వాలి. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను అమలు చేయాలి.

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం

**– మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు**



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

బీజేపీ పాలనలో దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు అన్నారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పాల్గొని ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఉన్మాద మనస్తత్వం కలిగిన ఒక ప్రభుత్వాన్ని మనం ఎదుర్కొంటున్నామని చెప్పారు. మన దేశ అప్పులు లక్షల కోట్లు పెరుగుతుంటే అదానీ ఆస్తులు మాత్రం భారీగా పెరుగుతున్నాయని అన్నారు. అదానీని ప్రశ్నిస్తే దేశద్రోహం కింద పరిగణిస్తున్నారని, ఒక పెద్ద అవినీతిపరుడిని ప్రశ్నిస్తే దేశ ద్రోహం అవుతుందా అని అడిగారు. అదానీ నుంచి ప్రధాని నరేంద్ర మోడీకి వాటా వెళ్తోందని ఆరోపించారు. కేంద్రంలో ఉన్మాద ప్రభుత్వం నడుస్తోందని తద్వారా భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కేంద్రంలో కేవలం పెట్టుబడిదారులు రక్షించేందుకు చూస్తున్నారని, అలానే అవినీతిపరుదుని రక్షించేందుకు చూస్తున్నారన్నారు. అదాని, మోడి అవిభక్త కవలలు కావడంతో ఆదాని సంపద ఎన్నో రెట్లు పెరుగుతోందన్నారు. భారతదేశం మాత్రం అప్పుల్లో కురుకుపోతుంటే అదానీ ఆదాయం మాత్రం నాలుగింతలు పెరుగుతుందన్నారు. అక్రమార్జన చేస్తున్న అదానీ ద్వారా మోడీకి వాటా అందుతుందని ఆయన ఆరోపించారు. దేశంలో వారు చేస్తున్న అవినీతిని ప్రశ్నించడానికి సిద్దమైన రాహుల్‌ని వేధింపులకు గురిచేయడం శోచనీయమన్నారు. మోడీ ప్రభుత్వం నిత్యం అవినీతిపై పనిచేస్తోంద న్నారు. ఇదేమిటని అవినీతిపై అదానీని ప్రశ్నిస్తే దేశద్రోహం కింది పెడుతున్నారన్నారు. మోడీ అదాని చేసే అవినీతిని ప్రశ్నించిన ఎంపీ రాహుల్ గాంధీ పైన దేశద్రోహం నింద మోపడం సమంజసం కాదన్నారు. కేవలం కుంటిసాకు వెతికి రాహుల్ ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్ష నేత ఎంపీ రాహుల్ గాంధీ ప్రసంగ పాఠాన్ని పార్లమెంటు స్పీచ్ నుంచి తొలగించడం అప్రజాస్వామికమైన చర్యగా ఆయన అభివర్ణించారు. పార్లమెంటు సభ్యుడిని అనర్హునిగా ప్రకటించాల్సిన వ్యక్తి రాష్ట్రపతి కాగా అలా జరగకుండానే రాహుల్ ని అనర్హునిగా ప్రకటించడం ఇంతవరకూ ఎప్పుడూ జరగలేదని ఇక ఎప్పుడు కూడా ఇలా జరగకూడదని అన్నారు. కోర్టు తీర్పు వచ్చిన వెంటనే కాపీ కూడా అందకుండా రాహుల్ పై అనర్హత వేటు వేయడం వంటి చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారని,చరిత్రలో ఎపుడు జరగలేద న్నారు. దేశం కోసం వారి సొంత ఆస్తులను త్యాగం చేసిన మోతీలాల్ వారసులు నెహ్రూ కుటుంబమైన రాహుల్ గాంధీకి ఢిల్లీలో సొంత ఇల్లు కూడా లేదని చెప్పారు. పార్లమెంట్ సభ్యుడు కి కేటాయించిన ఇల్లు కూడా ఖాళీ చేయాలని ఆదేశించడం చూస్తుంటే ఇది ఎంత అప్రజాస్వామికమైన చర్యో అవగతం అవుతుందన్నారు. గత ఇరవై ఏళ్లుగా ఎంపీగా కొనసాగుతున్న సీనియర్ పార్లమెంటు సభ్యులు రాహుల్ పై అనర్హత వేటు వేస్తే ఏ పి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటని కేవీపీ అన్నారు. కేవలం ప్రశ్నించడానికే వచ్చానన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆయనకు ఆపార్టీతో ఉన్న సన్నిహిత సంబంధాల కారణంగా మాట్లాడకపోవడం గమనించదగ్గ పరిణామమే అన్నారు. ఏపీ రాజకీయాలపై ప్రశ్నించే వ్యక్తి పవన్ కూడా నేడు కేంద్రంలో జరుగుతున్న అప్రజాస్వామిక విధానాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో చక్రాలు తిప్పాను అని చెబుతూ ఎన్డీఏకి సారధ్యం వహించిన చంద్రబాబు నేడు రాహుల్ గాంధీకి జరిగిన అన్యాయం పై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని దెప్పిపొడిచారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఆత్మ బంధువుగా పేరుగాంచిన వ్యక్తి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు. వైఎస్ కు అత్యంత సన్నిహితంగా ఉన్న కేవీపీ తన అల్లుడిగా భావించే ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు మాత్రం దూరంగా ఉంటున్నారు. తాజాగా ఆయన దీనిపై స్పందిస్తూ వైఎస్ కు దగ్గరగా ఉన్న తాను జగన్ కు దూరంగా ఎందుకు ఉంటున్నాననే విషయం గురించి త్వరలోనే చెపుతానని అన్నారు.

మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఉపాధ్యక్షులు కె జయరాజ్, విజయవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఆర్ వసంత్, కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ, కొలనుకొండ శివాజీ, నరహరిశెట్టి నరసరావు, అల్లం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# విలక్షణమైన వ్యక్తి శ్రీనాథరెడ్డి : సజ్జల



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
సీ రాఘవాచారి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథరెడ్డి వ్యక్తిత్వంలోనే విలక్షణ తత్వం ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సీ రాఘవాచారి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి సంస్మరణ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన శ్రీనాథరెడ్డి గురించి మాట్లాడుతూ శ్రీనాథ్‌రెడ్డి యాక్సిడెంటల్‌గా జర్నలిజంలోకి వచ్చారే తప్ప అదే వృత్తిగా ఎంచుకుని రాలేదని అన్నారు. ఆయన స్వతహాగా భూస్వామ్య కుటుంబంలోనుంచి వచ్చిన వ్యక్తి అన్నారు. అటువంటి కుటుంబంలోని వ్యక్తులకు సాధారణంగా పేదల కష్టనష్టాలు తెలియవు కాని అందుకు భిన్నంగా రాయలసీమ కష్టాలు, కరువు, సమస్యలను శ్రీనాథ్ రెడ్డి చవిచూశారన్నారు. ఆయన జర్నలిస్టుగా పనిచేస్తున్నపటినుంచీ శ్రీనాథరెడ్డి ఏమి చేసినా కొత్తగా ఉండేదన్నారు. విక్రమ సింహపురి యూనివర్శిటీ భాగస్వామ్యంతో జర్నలిస్టులకు అకాడమీ తరపున సర్టిఫికెట్ కోర్సును అందించారన్నారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఆయన ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కోవిడ్‌లోనూ ఎంతో బాధ్యతగా జర్నలిస్టుల కోసం పనిచేసారన్నారు. ఆయన విలక్షణమైన వ్యక్తిత్వంతోఎంతోమందిని ప్రభావితం చేయగలిగారని అన్నారు. ఆయన తనవద్ద ఉన్న మేధస్సును రచయితలకు, కథకులకు ఆయన ముడిసరుకుగా ఇచ్చారన్నారు. అంతే కాకుండా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తరపునరాయలసీమ ఉద్యమాల్లో ఆయన కీలకమైన పాత్ర మరువలేనిదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం చేసిన ప్రతీ కార్యక్రమాలను భుజాన వేసుకునేవారన్నారు. శ్రీనాథ్ రెడ్డి లేని లోటు ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా తనకూ తీరని లోటని అన్నారు. శ్రీనాథ్ రెడ్డి ఆత్మకి శాంతి కలగాలని ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ శ్రీనాథరెడ్డి తన వృత్తిపట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి అని అన్నారు. గత యాభై ఏళ్లుగా రాయలసీమలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదన్నారు. శ్రీనాథ్‌రెడ్డి పేరు మీద యోగి వేమన యూనివర్శిటీ జర్నలిజం విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించేందుకు కృషి చేయాలన్నారు. శ్రీనాథ్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జర్నలిజం వృత్తిని, కార్మిక ఉద్యమాన్ని సమన్వయం చేసుకుంటూ శ్రీనాథ్‌రెడ్డి ముందుకు సాగారన్నారు. తనకు వ్యక్తిగతంగా చాలా దగ్గరగా ఉండే వారన్నారు. ఆయనను ఒక మంచి జర్నలిస్టుగా గుర్తించిన ప్రభుత్వం ఆయనకు ఏపీ ప్రెస్ అకాడమి చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతో సముచిత మైన స్థానాన్ని కల్పించినట్లు అయ్యిందన్నారు. ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ సీ రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి మృతి జర్నలిజానికి, యూనియన్‌కు తీరనిలోటని అన్నారు. ఆయన ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్ అకాడమీకి అందించిన సేవలు మరువలేనివన్నారు.

జర్నలిజం వృత్తిని కార్మిక ఉద్యమాలను సమన్వయం చేసుకుని పనిచేసిన అరుదైన వ్యక్తి శ్రీనాథ్‌రెడ్డి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన పుట్టిన రాలయసీమ ప్రాంత సమస్యలపై తనదైన రీతిలో స్పందించి ఎన్నో వ్యాసాలు రాశారన్నారు. రాయలసీమ ప్రాంతానికే చెందిన రమణారెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి, మైసూరా రెడ్డి లాంటి వాళ్లతో కలిసి పనిచేశారన్నారు. తొలుత సజ్జల రామకృష్ణారెడ్డి, దేవులపల్లి అమర్, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు శ్రీనాథ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. సంస్మరణ సభకు అధ్యక్షత వహించిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి రాయలసీమ ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాడారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఎనలేని సేవలు అందించారన్నారు. ఒక జర్నలిస్టుకు ఉండవలసిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయన్నారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తమకు, జర్నలిజానికి తీరని లోటన్నారు. ఆయన వృత్తి పట్లఎంతో నిబద్ధతతో పనిచేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోషియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. సంస్మరణ సభలో ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజేయూ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జయరాజు, విజయవాడ యూనివర్సిటీ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి కొండా రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సాగిన "కృష్ణవేణి నదీ విహారం"



**ఇంద్రకీలాద్రి, నేటి పత్రిక ప్రజావార్త :**
ఈరోజు అనగా 07-04-2023 న సాయంత్రం మంగళ వాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ ఆలయం నందలి రుద్రయాగం జరుగు యాగశాల నందు శ్రీ గంగా దుర్గామల్లేశ్వర స్వామివార్లకు ఆలయ వైదిక అర్చక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీపై ఊరేగింపుగా దుర్గాఘాట్ నకు తీసుకుని వచ్చి, పవిత్ర కృష్ణానదీ తీరంవద్ద సిద్ధంచేసిన పంటు మీద స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ వైదిక అర్చక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించారు. అనంతరం ప్రదోష కాలమందు కృష్ణానదీ యందు స్వామి అమ్మవార్లకు 1.వేదపారాయణ, 2.లలితా సహస్ర నామములతో మరియు 3.మంగళ వాయిద్యములతో మూడు సార్లు జలవిహారం వైభవముగా నిర్వహించడం జరిగినది. ఉత్తరాయణంలో వసంత ఋతువు మరియు దక్షిణాయణములో శరత్ ఋతువులు విషయం ఋతువులు అయినందును ఈ సమయము నందు దుర్గా అమ్మవారిని ఆరాదించుట శ్రేష్టమని, అందులో భాగముగా ఉత్తరాయణకాలం చైత్రమాసం నందు వసంత నవరాత్రులు, అనంతరం శ్రీఅమ్మవారి బ్రహ్మోత్సవములు వైభవముగా నిర్వహించడం జరిగినదని స్థానాచార్యుల వారు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవములలో భాగముగా ఈరోజు మొట్టమొదటి సారిగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల "కృష్ణవేణి నదీ విహారం" నిర్వహించడం జరిగినదని, ఇక నుండి ప్రతి సంవత్సరం ఉత్తరాయణ కాలమందు "కృష్ణవేణి నదీ విహారం" కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఈ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ నగర పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు మల్లాది విష్ణు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, చింతా సింహాచలం, చింకా శ్రీనివాసరావు, నంబూరి రవి, బచ్చు మాధవీకృష్ణ, కేసరి నాగమణి, నిడమానూరి కల్యాణి, అల్లూరి కృష్ణవేణి, తొట్టడి వేదకుమారిలు పాల్గొన్నారు. వీరితో పాటుగా ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు వైదిక సిబ్బంది, వేదపండితులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎల్.రమ, సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్. రమేష్, అర్చకులు, పంటు దాత బొర్రా క్రాంతి కుమార్ మరియు కుటుంబసభ్యులు, ఏ సి పి హనుమంతరావు, ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజినీరు కృష్ణారావు మరియు పోలీసుశాఖ, రెవిన్యూ, ఎన్ డి ఆర్ ఎఫ్, ఇరిగేషన్ మరియు ఇతర శాఖ ల సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ గంగా దుర్గా మల్లేశ్వర స్వామివార్ల "కృష్ణ వేణి నదీ విహారము" ను భక్తులు విశేషముగా విచ్చేసి తిలకించారు. అనంతరం స్వామి అమ్మవార్లు మంగళ వాయిద్యముల నడుమ పల్లకీపై ఊరేగింపుగా తిరిగి మహామండపం చేరుకున్నారు.

# గ్రీనరీ అభివృద్ధి



**రాజమహేంద్రవరం, నేటి పత్రిక ప్రజావార్త :**
రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ యందు వివేకానంద జంక్షను అభివృద్ధి చేయడమైనదని మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగముగా గ్రీనరీ అభివృద్ధి చేయడమైనదని తెలిపారు. జంక్షను ప్రాంతాన్ని మరియు గ్రీనరీ మెయింటినెన్సు కొరకు స్వచ్ఛంద సంస్థలు, తదితర ఆసక్తి గలవారు వాటి నిర్వహణ కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చేందుకు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆసక్తి ఉన్న వారు నగరపాలక సంస్థకు ది.05-04-2023 నుండి (3) రోజుల లోగా ధరఖాస్తు చేయవలసినదిగా కోరడమైనది. ఇందులో సదరు జంక్షను యందు అభివృద్ధి చేసిన గ్రీనరీ. ఫుట్ పాత్, విగ్రహములు, పౌంటెన్లు స్వచ్ఛందముగా నిర్వహణ చేయవలసి ఉంటుందని తెలియచేశారు. చుట్టుప్రక్కల గ్రీనరీ మెయింటినెన్సు చేయవలసినచో కార్పొరేషన్ అనుమతిపై చేయవచ్చునని పేర్కొన్నారు.

# ఉద్యోగులు, అధికారుల సహకారంతోనే జిల్లా అభివృద్ధి : జిల్లా కలెక్టర్ డిల్లీరావు



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
ఉద్యోగులు, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడుపుతు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువ చేయగలుగుతున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లా కలెక్టర్‌గా పదవీ భాధ్యతలు చేపట్టి ప్రధమ సంవత్సరం పూర్తి చేసుకున్న జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావును ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా మరియు విజయవాడ నగరశాఖ కార్యవర్గ సభ్యులు కలిసి మంగళవారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ను అభివృద్ధి పదంలో అగ్రగామిక నిలపడంలో ఉద్యోగుల సహకారం ఎంతో కీలమైనదన్నారు. జిల్లా యంత్రాంగం ఉద్యోగులకు అప్పగించిన లక్ష్యాలను సాధించడంలో మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరువ చేయడంలో ఉద్యోగులు సహకారం ఎంతో అవసరమన్నారు. పారదర్శకమైన సేవలను అందించి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఏపిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ జిల్లాల పునవ్యస్తీకరణ అనంతరం ఏర్పడిన నూతన జిల్లాకు కలెక్టర్‌గా పదవీ భాధ్యలు చేపట్టి ప్రజా రంజక పాలన అందించడంలో వినూత్నశైలిని అవలంభిస్తూ రాష్ట్రంలోనే ఎన్‌టిఆర్ జిల్లాను మార్గదర్శకంగా నిలపడం అభినందనీయమన్నారు. జిల్లా కలెక్టర్‌గా సామాన్య ప్రజల సమస్యలను ఓర్పుగా విని, స్వయంగా పరిష్కార మార్గాన్ని కనుగొన్ని కింది స్థాయి అధికారులకు సూచించి పరిష్కరిస్తున్న తీరు ఆయా వర్గాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్న ఉద్యోగులను వెన్ను తట్టి ప్రోత్సహించడం ఉద్యోగులు మరింత ఉత్సహాంగా పనిచేయుటకు దోహదపడుతుందన్నారు. ప్రజలకు సేవలందించడంలో జిల్లాకు చెందిన ఉద్యోగులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ద్కెనందిక విధులతో పాటు జిల్లా యంత్రాంగం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్దంగా ఉంటారన్నారు. జిల్లా కలెక్టర్‌కి అభినందనలు తెలిపిన వారిలో ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యండి ఇక్బాల్, కార్యవర్గ సభ్యులు బి. సతీష్ కుమార్, యం రాజుబాబు, డి. విశ్వనాథ్, సిహెచ్ మధుసుదన్‌రావు, నాగేంద్రరావు, బివి రమణ, నగర కార్యవర్గ సభ్యులు కె. శివలీల, సిహెచ్. శ్రీరామ్, కె. సంపత్‌కుమార్, నజీర్‌ఉద్దీన్, వి.వి.ప్రసాద్, కాశీమ్, గణేష్, వరప్రసాద్, కె. శివశంకర్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యశ్రీ పథంకం క్రింద వర్కింగ్ జర్నలిస్టులకు రూ. 2 కోట్ల మేర నగదు రహిత వైద్య సేవలు

– ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు హర్షం

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
గత ఆర్ధిక సంవత్సరం (2022 – 23)లో డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథంకం క్రింద వర్కింగ్ జర్నలిస్టులకు రూ. 2 కోట్ల మేర నగదు రహిత వైద్య సేవలు అందించినందుకు ఆ సంస్థ సి.ఈ.ఓ. ఎం.ఎన్. హరీంద్రప్రసాద్‌కు ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ అమలులో క్షేత్ర స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల ఎదుర్కొంటున్న పలు సమస్యల పై మార్చి 15 వ తేదీన తాము ఇచ్చిన లేఖ కు ఆ సంస్థ సి.ఈ.ఓ. లేఖ ద్వారా స్పందించిన తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. హెల్ప్‌లైన్ '104' లో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఒక ప్రత్యేక 'లైన్' ఏర్పాటుచేస్తున్నట్లు ఆ లేఖ లో పేర్కొన్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 2510 ప్రొసీజర్స్‌ను నగదు రహిత వైద్య సేవలు విధానంలో వర్కింగ్ జర్నలిస్టులకు వర్తింపచేయడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ పథంకం క్రింద 8699 వర్కింగ్ జర్నలిస్టులు, వారి పై ఆధారపడ్డ 26,707 మందికి నగదు రహిత వైద్య సేవలు అందుతున్నట్లు సి.ఈ.ఓ. లేఖ ద్వారా స్పష్టమైందని చైర్మన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీ ని సులభతరం చేస్తూ ప్రభుత్వ ఉత్తరువులు వెలువడడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 12న ఇఫ్తార్ విందు

**హైదరాబాద్, నేటి పత్రిక ప్రజావార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న ఇఫ్తార్ విందు నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి తన కార్యదర్శి భూపాల్‌రెడ్డిని ఆదేశించారు. ఇఫ్తార్ విందుకు కోసం ఎల్‌బీ స్టేడియంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇఫ్తార్ విందులో సీఎం కేసీఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తోంది.

## బస్సులలో గంజాయి/డ్రగ్స్ రవాణాపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆర్టీసీ ఎం.డి. ద్వారకాతిరుమలరావు

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



ఇటీవల తరచూ పత్రికలలో మరియు ప్రసార మాధ్యమాల్లో గంజాయి/డ్రగ్స్ రవాణా పై వస్తున్న వరుస కథనాలపై స్పందిస్తూ, ఆర్టీసీ ఎం.డి. సి హెచ్. ద్వారకాతిరుమల రావు, ఐ.పి.ఎస్. అన్ని జిల్లాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో, ప్రజా రవాణా అధికారులతో ఈ రోజు అనగా 03.04.2023 న వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ.పి.ఎస్.ఆర్టీసీ బస్సులలో గంజాయి, గుట్కా, లిక్కర్ మరియు చట్ట విరుద్ధమైన ఇతర వస్తువుల రవాణాపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ ప్రతిష్టకి భంగం కలిగించే ఎటువంటి చర్యలనూ ఉపేక్షించేది లేదని తెలియజేశారు. కార్గో ద్వారా బుక్ చేసే పార్శిళ్ళపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. కొంత మంది డ్రైవర్లు, కండక్టర్లు అనుమతి లేని లగేజ్ ని తీసుకుంటున్నారని, అలా తీసుకోవడం వలన చాలా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. బస్సులో ప్రయాణించే వారిని సురక్షితంగా గమ్యాన్ని చేర్చవలసిన బాధ్యత డ్రైవర్లపై ఉందని, సిబ్బంది తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని తెలిపారు. మంచిగా, నిజాయితీగా నడుచుకునే సిబ్బంది పట్ల మంచిగానే ఉంటామని, ఎవరైనా అవినీతికి పాల్పడినా, ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే చర్యలు చేసినా, సంస్థ పేరు చెడగొట్టేలా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆర్టీసీ యొక్క అన్ని కౌంటర్లలో గంజాయి, మత్తు పదార్ధాలు, పేలుడు పదార్ధాలు, చట్ట బద్దంగా నిషేదించబడిన ఏ వస్తువులనూ అనుమతించరాదని హెచ్చరికలు జారీ చేశారు. పార్శిళ్ళపై నిఘా ఉంచాలని, ఇకపై బుక్ చేసే ప్రతి పార్శిల్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి కార్గో సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని వివరించారు. నిషేదిత వస్తువులను బుకింగ్ చేయడానికి ప్రయత్నించిన వారి సమాచారాన్ని, వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా వినియోగదారుని ఆధార్ గుర్తింపు కార్డు, అడ్రస్, ఫోన్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని, అదే విధంగా పార్శిల్ అందుకునే వారి పూర్తి వివరాలు నమోదు కూడా తప్పనిసరి చేయాలని ఆదేశాలిచ్చారు. సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కే.ఎస్.బ్రహ్మానంద రెడ్డి (ఆపరేషన్స్), ఏ. కోటేశ్వరరావు( అడ్మిన్) , ఓ.ఎస్.డి. (స & ఎల్) రవి వర్మ, సి.టి.ఎం. (కమర్షియల్) చంద్రశేఖర్, సి.టి.ఎం.(ఓ) నాగేంద్ర ప్రసాద్, త్రినాధ్( డిప్యూటీ సి.టి.ఎం.), ఇంకా అన్ని జోన్ల అధికారులు, జిల్లా ప్రజా రవాణా అధికారులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు.

# రాష్ట్ర ఇంధన సామర్థ్య పాలసీని రూపొందించాలని ఏపీ ప్రభుత్వం యోచన

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడంలో దోహదపడే ఇంధన సామర్థ్య రంగంలో స్పష్టమైన ఫలితాలను సాధిస్తూ దేశ స్థాయిలో ప్రశంసలు పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రం లో ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి ప్రత్యేకమైన ఇంధన సామర్థ్య పాలసీని రూపొందించాలని యోచిస్తోంది. ఏటా కనీసం రూ.1200 కోట్ల మేర విలువైన విద్యుత్‌ను ఆదా చేసే లక్ష్యంగా ఈ పాలసీని రూపొందించబోతోంది. ఈ ఇంధన సామర్థ్య పాలసీ ద్వారా నిర్దేశించిన ఇంధన డిమాండ్ 67,890 మిలియన్ యూనిట్ల (2023-24 ఏపీఈఆర్సీ టారిఫ్ ఆర్డర్ ప్రకారం)లో 25 శాతం ఇంధన పొదుపు సాదించేందుకు దోహదపడనుంది. రాష్ట్రంలోని వివిధ రంగాలలో సరికొత్త ఇంధన సంరక్షణ, సాంకేతికతలను ప్రోత్సహించడంలో ఈ పాలసీని అమలు చేయడం వల్ల ఇంధన భద్రత సాదించేందుకు, 24/7 నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ,విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అలాగే ఇది రాష్ట్ర ఆర్థిక రంగంపై సానుకూల ప్రభావాన్ని చూపనుంది. ఇంధన శాఖ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) కార్యనిర్వాహక కమిటీ సమావేశం కొద్ది రోజుల్లో జరగనుంది, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఏపీఎస్ఈసీఎం చైర్మన్ కేఎస్ జవహర్‌రెడ్డి ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి కే విజయానంద్తో దీనిపై ఆదివారం చర్చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ఇంధన పొదుపు కార్యకలాపాలు మరియు ఇంధన సామర్థ్యానికి సంబంధించిన భవిష్యత్తు ప్రణాళికల గురించి వివరాలడిగి తెలుసుకున్నారు.

24/7 నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వ విధానాల్లో అత్యంత ముఖ్యమైన లక్ష్యాల్లో ఇది ఒకటిగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్తు ప్రధాన చోదకమన్నారు. ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఏపీ ట్రాన్స్కో మరియు నెడ్క్యాప్ గెలుచుకున్న స్కోచ్ అవార్డులు, ఎనర్షియా అవార్డులు మరియు స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ గెలుచుకున్న ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డుతో సహా గత నాలుగు నెలల స్వల్ప వ్యవధిలో ఆరు ప్రధాన అవార్డులను గెలుచుకున్నందుకు విద్యుత్ సంస్థలను ఆయన అభినందించారు. మొట్టమొదటిసారిగా భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డు భవిష్యత్లో మరింత మెరుగైన పనితీరు కనబరిచేందుకు దోహదపడుతుందన్నారు.

ఇంధన సామర్థ్య విధానంపై ముఖ్య కార్యదర్శి అడిగిన ప్రశ్నకు విజయానంద్ సమాధానమిస్తూ, పరిశ్రమలు, భవన రంగం, మున్సిపల్, వ్యవసాయం, రవాణా రంగాలలో ఇంధన పొదుపు మరియు ఇంధన సామర్థ్య కార్యక్రమాలను రూపొందించడంలో ఇంధన సామర్థ్య పాలసీ దోహదపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ అంచనా ప్రకారం, దాదాపు 67890 మిలియన్ యూనిట్ల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ డిమాండ్లో, దాదాపు 17 వేల మిలియన్ యూనిట్ల ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఎనర్జీ కన్జర్వేషన్ యాక్ట్ 2001ని సమర్థవంతంగా అమలు చేయడం మరియు కర్బన ఉద్గారాల (గ్రీన్ హౌస్ వాయువులు) గణనీయమైన తగ్గింపుతో వివిధ రంగాలలో ఇంధన సామర్థ్య లక్ష్యాలను సాధించడం ఈ ఇంధన సామర్థ్య పాలసీ లక్ష్యం. ఇది నివాస, వాణిజ్య భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలలో స్టార్ రేటెడ్ వంటి ఇంధన సామర్థ్య పరికరాల వినియోగం మరియు వాటి ప్రచారం పై దృష్టి సారిస్తుందని ప్రత్యేక సీఎస్ విజయానంద్ తెలిపారు.

ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని స్టీరింగ్ కమిటీని మరియు వివిధ రంగాలకు చెందిన హెచ్ఓడిల నేతృత్వంలోని సాంకేతిక కమిటీని ఏర్పాటు చేయాలని పాలసీ ఉద్దేశించిందని చెప్పారు. స్టీరింగ్ కమిటీ మరియు సాంకేతిక కమిటీ పాత్రలు మరియు బాధ్యతలను నిర్వచించడం అందులో భాగమన్నారు. ఇంధన సామర్థ్యం పై అవగాహనను కల్పించడం, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం, పెట్టుబడులను ఆకర్షించడం, వినూత్న ఫైనాన్సింగ్ మరియు మార్కెట్



పరివర్తన వ్యూహాలను రూపొందించడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

అందుబాటులో ఉన్న ఇంధన వనరులను లాభదాయకంగా మరియు సమర్ధవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా అన్ని రంగాలకు స్థిరమైన ఇంధన సరఫరాను అందించి తద్వారా రాష్ట్రంలో ఇంధన సుస్తిరత కు ఇంధన సామర్థ్య పాలసీ ఎంతగానో దోహదపడుతుంది అని ఇందన శాఖ ప్రధాన కార్యదర్శి తెలిపారు. సమర్ధ వంతమైన పర్యావరణ వ్యవస్థ ను రూపొందించడానికి మరియు ఆంధ్రప్రదేశ్ ను అత్యంత ఇందన సమర్ధవంతమైన రాష్ట్రముగా అభివృద్ధి చేయడానికి ఈ పాలసీ దోహద పడుతుంది అని ఇందన శాఖ ప్రధాన కార్యదర్శి అభిప్రాయపడ్డారు.

Printed, Published and Owned by KONDURI SRINIVASARAO, Printed at M/s Arunodaya Note Book Manufacturers Pvt Ltd, D.NO: 33-5-9 Papaiah Street, Seethurampuram, VIJAYAWADA, Krishna District , Andhra Pradesh and Published From H.No: 24-9/1-148, Ramanagar, Ramakoti Maidanam, Bavajipeta 1st Line cross, VIJAYAWADA Krishna District Andhra Pradesh.
Editor Konduri Srinivasarao, RNI Title APTEL/2021/80559, Phone :9948877444, Email Id: konduri9999@gmail.com